తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

సోమవారం
23 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

కమ్ముకున్న దట్టమైన

పొగమంచు..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనంసాక్షి)

వేములవాడలో ఆదివారం తెల్లవారు జామున దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు తెరలతో పట్టణ రహదారులు,పరిసర ప్రాంతాలను ఆవరించడంతో కొద్దిదూరంలో ఉన్న వాహనాలు,భవనాలు సైతం స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొంది.పొగమంచుతో కమ్ముకున్న పట్టణ పరిసరాలు కోనసీమ అందాలను తలదన్నేలా ప్రకృతి సోయగాన్ని సంతరించుకున్నాయి. ఉదయం వేళ మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రహదారులపై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించారు. దృశ్యమానత తగ్గడంతో వాహనాలు నెమ్మదిగా సాగాయి.మంచు తెరల మధ్య వేములవాడ ప్రకృతి అందాలతో కనువిందు చేసింది.





కేటీఆర్‌ను కలిసి చిన్నారి అధ్వికకు జన్మదిన ఆశీర్వాదాలు..

గంభీరావుపేట నవంబర్ 22 జనంసాక్షి

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులు ఎగదండి అర్జున్ మౌనిక దంపతుల కుమార్తె ఎగదండి అధ్విక 6వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్నారి అధ్విక జన్మదిన వివరాలు తెలియజేసి, కేటీఆర్ చేతుల మీదుగా జన్మదిన శుభాకాంక్షలు, ఆశీర్వాదాలు తీసుకున్నారు.

కేకే మహేందర్ రెడ్డి కృషితో 19 మందికి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, నవంబర్ 22 (జనంసాక్షి):

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక కృషితో కొత్తపల్లి గ్రామానికి చెందిన 19 మందికి మొత్తం రూ. 5 లక్షల 95 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుక రాజు, మాజీ ఉపసర్పంచ్ కుకునూరి రాజనర్సు, మేడ కుమార్ తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన 19 కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా కృషి చేసిన సిరిసిల్ల ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కేకే మహేందర్ రెడ్డికి ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేరెళ్లలో ఉచిత వైద్య శిబిరం

150 మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

సిరిసిల్ల నవంబర్ 22 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శ్రీ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో, సిరిసిల్లలోని సరయు హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 100 మంది చిన్నారులకు, 50 మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, వ్యాధుల నివారణ, మహిళల ఆరోగ్య సమస్యలపై వైద్యులు అవగాహన కల్పించి, తగిన వైద్య సలహాలు మరియు కౌన్సెలింగ్ అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సరయు హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్‌కు, కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు సరయు హాస్పిటల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.





బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

కథలాపూర్ నవంబర్ 22 (జనంసాక్షి)

కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ ప్రసాద్ (పీఎంపీ) కూతురు గుగ్గిళ్ళ లక్ష్మ(17) ఇటీవల ప్రమాదవశాత్తు బస్సు కింద పడి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల సీనియర్ నాయకులు మామిడిపల్లి రవికుమార్, గడ్డం భూమారెడ్డి, ముజీబ్, సాయిరెడ్డి, నరేందర్, ఇర్ఫాన్, గంగాధర్, సాయి కుమార్, రమేష్, రాజారెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం

పలు కుటుంబాలను ఆశీర్వదించిన మాజీ మంత్రి



గంభీరావుపేట, నవంబర్ 22 జనం సాక్షి:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ గంభీరావుపేట మండలంలో పర్యటించి పలు కుటుంబాల శుభకార్యాల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మండలంలోని నర్మాల గ్రామానికి చెందిన యదిల్లాల్ కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అలాగే ముస్తఫానగర్ గ్రామానికి చెందిన వీరబోయిన రమేష్ దంపతుల కుమారుడు సాయిరాం, సంధ్య దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన అనన్యను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాఫ్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, వెంకట్ స్వామి గౌడ్, ఎగదండి స్వామి, ముస్తఫా నగర్ ఉపసర్పంచ్ దేవేందర్, బండ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు



ముస్తాబాద్ నవంబర్ 22 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రం లోని ముస్తాబాద్ పట్టణంలో కోతుల దాడిలో వృద్ధురాలికి గాయాలు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇంటిముందు ఉండగా కోతి ఒకే సారి దాడి చేయడంతో గాయాలయ్యాయి ముస్తాబాద్ పట్టణంలో కోతుల వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. బయటికి వెళ్లాల ంటే వణుకుతూ భయపడుతున్నారు. వెంటనే సంబంధించిన అధికా రులు కోతుల బెడద నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

మానేరు సీబీఎస్ఈ విద్యార్థి ఎంపిక



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 22,(జనం సాక్షి):మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో ఈనెల 25వ తేదీ వరకు జరగనున్న 70వ ఎస్‌జీ ఎఫ్ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-14 బాలబాలికల కబడ్డీ ఛాంపి యన్‌షిప్ పోటీలకు కరీంనగర్ పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థి బి.మోహన్ ఎంపికయ్యాడు.ఈనెల 20న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో మోహన్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.ఈ సందర్భంగా మోహన్‌ను మానేరు విద్యాసంస్థల అది ,నేత కదారి అనంతరెడ్డి అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్త మ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాం క్షించారు.ఈ కార్య క్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కదారి సునీతారెడ్డి ,ప్రిన్సిపాల్ రాజు చాకో,పీఈటీలు మహేందర్ ,తిరుపతి స్వామి,అభి లాష, సాయి,అన్వర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరు లు మోహ న్‌ను అభినందించారు.

చేయూత పెన్షన్ల పంపిణీ



సిరికొండ నవంబర్ 22(జనం సాక్షి): మండలంలోని కుర్దుల్ పేట్ గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ఆదేశాలతో ఉప సర్పంచ్ గాండ్ల సతీష్ పటేల్ నాలుగు చేయూత పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారు మన ఎమ్మెల్యే గారు అని మన గ్రామానికి ప్రత్యేక నిధులు ఇచ్చినందుకు ఎమ్మెల్యే గారికి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాన ని అన్నారు. తూంపల్లి సుమన్. గంగారం. లింబయ్య పాల్గొన్నారు

81 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రతి కుటుంబానికి రక్షణ కవచం.. ఏఎంసి చైర్మన్ హమీద్



గంభీరావుపేట, నవంబర్ 22 (జనం సాక్షి): గంభీరావుపేట మండలానికి మంజూరైన రూ.18 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం శాధికానా ఫంక్షన్ హాల్‌లో 81 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ హమీద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు, పీఏసీఎస్ చైర్మన్ వేషాల వెంకటి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరుకు సహకరించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి రక్షణ కవచంగా నిలుస్తుందని, ప్రభుత్వం రూ.5 లక్షల బీమా కవరేజీ కల్పిస్తూ ప్రీమియం చెల్లిస్తోందని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, అర్హులకు కొత్త పెన్షన్లు వంటి పథకాలతో ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటోందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీసర్వ్ చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మేడ భాస్కర్, సర్పంచ్ చేకూరి మహేష్, గాడిచర్ల శ్రీనివాస్, గంగి స్వామి, ఎలుక రాజు, భాస్కర్ నాయక్, అజీమ్, ఆనందం, నుశ్రత్, నర్సింలు, మల్లయ్య, రవి, సంతోష్, బాలయ్య, రాజు, అంజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు



ముస్తాబాద్ నవంబర్ 22(జనం సాక్షి)ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 66 మంది లబ్ధిదారులకు రూ.18,20,600 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు మాట్లాడుతూ.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్యం ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు పెద్ద భారంగా మారుతున్నాయని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారులబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ.తమ అనారోగ్య సమస్యల సమయంలో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందడం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి, కేకే మహేందర్ రెడ్డి గారికి, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అరుట్ల మహేష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ ఎన్ ఎస్ యుష్ణ కార్య దర్శి మీడిదొడ్డి భాను సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి బండి శ్రీకాంత్ ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షుడు కొమరవెల్లి బండారి సాయి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాణానికి ప్రగతిశీల యువకులంతా పోరాడాలి

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ



గోదావరిఖని, జనంసాక్షి :స్థానిక ఐఎఫ్‌టియు కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా 9వ మహాసభను ఆదివారం నిర్వహించారు.ఈ మహాసభకు ప్రగతిశీల యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ జెండావిష్కరణ చేయగా, అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి మహాసభను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ దేశ నిర్మాణ పురోగమనానికి పునరుత్పత్తికి అవసరమైన మేధావులను, రచయితలను, శాస్త్రవేత్తలను, పరిశోధకులను, కవులను, కళాకారులను, సామాజికవేత్తలను, యువతరం నుండి తయారు చేసుకోవాలన్నారు. జీవితంలో ఉత్సాహం, ఉడుకు రక్తంలో ఉరకలు వేసే ఉజ్వలమైన శక్తి యువతరానికి ఉందన్నారు.ఉరిత్రాడును చిరునవ్వుతో స్వీకరించిన భగత్ సింగ్ , బ్రిటీష్ పాలకులను ముప్పు తిప్పలు పెట్టిన ఆజాద్, అల్లూరి వారసత్వాన్ని స్వీకరించి పి వై ఎల్ ముందుకు సాగుతుంద న్నారు. యువతరం తలుచుకుంటే అనేక అసమానతలతో కూడిన చీకటి వ్యవస్థను సైతం కూకటి వేళ్ళతో పెకిలించగల శక్తి యువతరానికి ఉన్నదన్నా రు.అన్యా యాలు, అక్రమాలు, అవినీతి, స్వార్థాన్ని కులం, మతం, దురభిప్రా యాలు ద్వేషాలపై పోరాడే తరం యువకుల దాన్ని పేర్కొన్నారు.మూఢ విశ్వాసా లు, ఆచా రాలు, సనాతన పద్ధతులు, సినిమాల్లో అశ్లీల సాహిత్యం, ఆధ్యాత్మిక సంస్కృతికి వ్యతిరేకంగా సమరశీల పోరాటం చేస్తుందని తెలిపారు.ప్రగతిశీల యువకులు సమాజంలో మార్పుపై జరిగే పోరాటంలో చురుకైన పాత్రలు పోషిస్తూ, యువ తకు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు రావాలని, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలపై నిరంతరం పోరాటాలు జరుపు తారన్నారు.రాజకీయ చైతన్యాన్ని నింపుతూ ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఆవిర్భవించి 4 దశాబ్దాలు అవుతుందని,పోరాట పరవళ్ళు తొక్కుతూ ఎన్నెన్నో త్యాగాలకు వెన్ను చూపక నిరంతర ప్రయత్నాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి అమరులైన మేకల రాజన్న, కత్తెరమల్ల పోచన్న, ఆరుముళ్ల భూమన్న, భూషిపాక రాజన్నల అమరత్వంతో మరింత ప్రగతిశీల ఉద్యమాలు ముందుకు సాగుతున్న అన్నారు.బిజెపి అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్, హిందూ ఫాసిస్టు దేశంగా మార్చే ప్రయత్నాలను తీవ్రం చేసిందన్నారు. విష సంస్కృతిని విడనాడాలని, చెడు వ్యసనాలను దూరం చేసుకోవాలని, సమాజ మార్పు కోసం పోరాడాలని, పాలకుల మోసపూరిత కుట్రలను ఎండగట్టి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే వరకు పోరాటాలను ఉధృతం చేయాలని, నవ సమాజ నిర్మాణంకై ప్రగతిశీల యువకులంతా పోరాడాలని పిలుపునిచ్చారు.పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్, అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో పివైఎల్ మాజీ రాష్ట్ర నాయకులు కోడిపుంజుల రాజన్న ప్రారంభ ఉపన్యాసం చేయగా, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఈ నరేష్, చిలుక శంకర్ , తోకల రమేష్, ఆరుముళ్ల తిరుపతి, బి. ఆనం ద్,సమ్మెట తిరుపతి, తిర్రి బాలకృష్ణ,ఈదునూరి బాబు,బండి అశోక్,దూల ంసతీష్, పోరండ్లరాజేందర్,ప్రేమ్‌కుమార్ , నాయకులు ఈ. రామకృష్ణ , గుండేటి మల్లేశం, ఐ.రాజేశం, కే.జ్యోతి, మెరుగు చంద్రయ్య, పి.స్వామి,అరుణోదయ రాజన్న, మాలెం తిరుపతి, సృజన్ కుమార్, బండి అశోక్, కోడిపుంజుల భూమే ష్, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట మున్సిపాలిటీలో ఉన్న పలు సమస్యలు తీర్చండి

మున్సిపల్ కమిషనర్ను కోరిన సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్



జమ్మికుంట, నవంబర్ 22 (జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు,ఆసరా పెన్షన్లు పేదవారికి అందడం లేదని జమ్మికుంట పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి దండిగారి సతీష్ అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ సమావేశం జమ్మికుంట పట్టణంలో తూర్పాటి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్ హాజరై మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో 30 వార్డుల్లో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. నాయిని చెరువును అభివృద్ధి చేయలేదని,రిజర్వాయర్ చేస్తే పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ఉంటుందని,మినీ ట్యాంక్ బండ్, వాకింగ్ ట్రాక్ చేస్తామని అప్పుడు ఉన్న పాలకవర్గం అన్నారని అన్నారు.ఇప్పుడున్న పాలకవర్గం అట్టి సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు.అదేవిధంగా జమ్మికుంట పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని రోడ్లు,స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్, కరెంటు, దోమల,కోతుల,సమస్యలు ఉన్నాయని ఇవన్నీ కమిషనర్ దృష్టికి తీసుకుపోతామని అవి వెంటనే పరిష్కరించకపోతే జమ్మికుంట పట్టణంలో ఉన్న ప్రజలను ఏకం చేసి ఆందోళన పోరాటాలను చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్లూరి కిషోర్, తాటికంటి రంజిత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్లో బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

బీజేపీ సీనియర్ నాయకుడు కాశెట్టి కుమార్ పిలుపు



హుజూరాబాద్, నవంబర్ 22 (జనం సాక్షి) :కరీంనగర్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో సోమవారం నిర్వహించనున్న మహా పాదయాత్రను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి కుమార్ కోరారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ...బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ మహా పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలవనుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ గడ్డపై నిర్వహించనున్న ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బీజేపీ ప్రజా విశ్వాసాన్ని చూరగొంటూ అభివృద్ధి, సంక్షేమం, దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కొనియాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వం పార్టీకి మరింత దిశానిర్దేశం చేస్తుందని, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, తెలంగాణలో బీజేపీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన నాయకత్వం రాష్ట్రంలోని యువతకు, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. లరాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కరీంనగర్కు తరలివచ్చి మహా పాదయాత్రలో భాగస్వాములు కావాలని కోరారు. పార్టీ ఐక్యతను, బీజేపీ బలాన్ని చాటుతూ ఈ మహా పాదయాత్రను చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని కాశెట్టి కుమార్ విజ్ఞప్తి చేశారు.

రుద్రంగిలో నేటి నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరునాళ్లు జాతర

చైర్మన్ సామ మోహన్ రెడ్డి



రుద్రంగి, నవంబర్ 22 (జనం సాక్షి)రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ప్రహ్లాద పర్వతంపై సోయంబుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాలు నేటి నుండి అనగా సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజుల పాటు ఘనంగా జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ సామ మోహన్ రెడ్డి తెలిపారు.ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ... ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో పౌర్ణమి రోజున ఇట్టి జాతర మహోత్సవం వైభవంగా జరుగుతుందని, స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ప్రజలు పురాతన కాలం పూర్వీకుల నుండి వస్తున్న ఆనవాయితీగా ఇట్టి జాతర మహోత్సవం జరుగుతుందన్నారు.భక్తులు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి:23వ తేదీ సోమవారం: సాయంత్రం 6.30 గంటలకు అత్యంత వైభవంగా పుష్పాలంకరణలో గోదావరి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవము జరుగుతుంది.24వ తేదీ మంగళవారం: ఉదయం నుండి తిరునాళ్ళు (జాతర), అన్నదాన కార్యక్రమము జరుగుతుంది. అనంతరం సాయంత్రం నాగవల్లి, రాత్రి నిత్యోత్సవములతో యక్షగానము నిర్వహించబడుతుంది.25వ తేదీ బుధవారం: ఉదయం శ్రీ స్వామి వారి రథోత్సవము జరుగుతుంది. కావున భక్తులం దరూ భక్తి శ్రద్ధలతో ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాద ములను స్వీకరించగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈర్నం నవీన్,గుగ్గిల తిరుపతి, ఆకుల పెద్దన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటారు.

దీక్షా దివస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

వినూత్నంగా వాల్ రైటింగ్ రాసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, నవంబర్ 22 (జనంసాక్షి) : ఈ నెల 29న కరీంనగర్ అలుగునూర్లో నిర్వహించే దీక్షా దివస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో కేసీఆర్ దీక్షా దివస్ బహిరంగ సభపై వినూత్నంగా వాల్ రైటింగ్ రాశారు. యువతకు చరిత్ర తెలియాలిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో జరిగే బహిరంగ సభ నేటి యువతకు చరిత్ర తెలిసేలా నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగా సాధించుకున్నాం? రాష్ట్ర సాధన కోసం ఉద్యమం ఎలా జరిగింది? గత పదేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమిటి? ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ఏం చేస్తోంది? అనే విషయాలను యువతకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దీక్షా దివస్ ప్రారంభమైన రోజు పుట్టిన పిల్లలకు నాటి ఉద్యమం ఏ విధంగా జరిగిందో, తెలంగాణ ఏ విధంగా సాకారమైందో తెలియదన్నారు. చరిత్ర ఎవరైతే తెలుసుకుంటారో వాళ్లే చరిత్ర సృష్టిస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. అలుగునూరులో జరిగే దీక్షా దివస్ సభకు మంథని నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కమ్ముకున్న దట్టమైన పొగమంచు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనంసాక్షి) వేములవాడలో ఆది వారం తెల్ల వారు జామున దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు తెరలతో పట్టణ రహదారులు, పరిసర ప్రాంతాలను ఆవరించడంతో కొద్ది దూరంలో ఉన్న వాహనాలు,భవనాలు సైతం స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొంది. పొగమంచుతో కమ్ముకున్న పట్టణ పరిసరాలు కోనసీమ అందాలను తలదన్నేలా ప్రకృతి సోయగాన్ని సంతరించుకున్నాయి. ఉదయం వేళ మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో రహదారులపై ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించారు. దృశ్యమానత తగ్గడంతో వాహనాలు నెమ్మదిగా సాగాయి .మంచు తెరల మధ్య వేములవాడ ప్రకృతి కనువిందు చేసింది.

స్వర్ణ పథకం సాధించిన గురుకుల విద్యార్థిని



మల్యాల నవంబర్ 22 (జనం సాక్షి)మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలోని గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థిని ఆర్.మనీషా(ఇంటర్ సెకండియర్) మెట్పెల్లి మండలంలోని వెంపేటలో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ రేస్ లో భాగంగా అండర్ 18 బాలికల 4 కిలో మీటర్ల విభాగంలో బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస,పిఈటి తెలిపారు. మనీషాను ప్రిన్సి పాల్,పిఈటి, ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థినిలు అభినందించారు.

కుటుంబ సమేతంగా ఆదివరాహ స్వామిని దర్శించుకున్న మంత్రి పీఏ చంద్రశేఖర్



కమాన్పూర్, నవంబర్ 22, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానాన్ని, రామగిరి మండలంలోని సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు పీఏ ఆకుల చంద్రశేఖర్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతారెడ్డి, ఆలయ అర్చకులు, కమిటీ డైరెక్టర్లు చంద్రశేఖర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఆర్చరీలో సత్తా చాటిన కమాన్పూర్ విద్యార్థినులు




కమాన్పూర్, నవంబర్ 22 (జనం సాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ రుద్రమదేవి స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్చరీ పోటీలలో కమాన్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి చదువుతున్న ఎం. శ్రీనిత్య, 7వ తరగతి చదువుతున్న ఎం. మితాలి, ఎం. సహస్ర రజిత పతకాలు గెలిచి, నిర్మల్లో జరిగే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలోనూ సత్తా చాటాలిరాష్ట్రస్థాయి పోటీలకు తమ విద్యార్థినులు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ బండి రేణుకను ప్రత్యేకంగా అభినందించారు. శ్రీనిత్య, మితాలి, సహస్రలకు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆపదలో రక్తదానంతో ఇద్దరికి అండగా ఆసరా ఫౌండేషన్



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 06,(జనం సాక్షి):ఆపదలో ఉన్న ఇద్ద రు వ్యక్తులకు రెండు యూనిట్ల రక్తాన్ని అందించి ఆసరా ఫౌండేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటు కున్నారు.ఈ విషయాన్ని ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు,ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ ఒక ప్రకటనలో తెలిపా రు.కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి అత్యవసరంగా అరుదైన ఏబీ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఫౌండేషన్ సభ్యుడు ఆర్.సాయి ప్రణీత్ రక్తదానం చేసి ఆదుకున్నా రు.అదేవిధంగా హైదరా బాద్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ కోసం చికిత్స పొందుతున్న మరో వ్యక్తికి బీ పాజిటివ్ రక్తం అవసరం కాగా, సభ్యుడు కె.అనిల్ రావు రక్తదానం చేసి అండ గా నిలిచారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన సాయి ప్రణీత్, అనిల్ రావులను డాక్టర్ రాపోలు గోపికృష్ణ అభినం దించారు. రక్తదాన ం మరొకరి ప్రాణాలను కాపాడే గొప్ప మానవీయ సేవ అని పేర్కొ న్నారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె. ప్ర వీణ్, జి.తిరు పతి ,ఎం. రవిచందర్,ఎస్.నిఖిల్ పాల్గొని రక్తదాతలను అభినందించారు.

బోధన్ ఏకచక్ర శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



బోధన్,నవంబర్22(జనంసాక్షి):నిజామాబాద్ జిల్లా బోధన పట్టణ ంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో కార్తీకమాసాన్ని పురస్కరిం చుకొని ఆదివారం రోజున సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వ హించారు. ఈ వ్రతములలో 52 మంది జంటలు పాల్గొన్నారు. సత్య నారాయణ వ్రతములు జరిపిన దంపతులకు సంజీవరెడ్డి నాగరాణి దంపతులు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సామూహిక సత్య నారాయణ వ్రతములలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు (చైర్మన్) లక్ష్మణరావు పటేల్, మౌనిక పోశెట్టి, వీరప్ప ఆర్గండా శంకర్ సున్నం గంగాధర్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో కార్యనిర్వహణ అధికారి రాములు, ఆలయ అర్చకులు మహేష్, శివకు మార్, సిబ్బంది సుధాకర్, చంద్రకళ, పుష్ప, భక్తులు పాల్గొన్నారు.

జాన్కంపేట్ గ్రామంలో మెగా హెల్త్ డెంటల్ క్యాంప్



ఎడపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి) : ఎడపల్లి మండలం జానకం పేట గ్రామంలో ఆదివారం మెగా హెల్త్ డెంటల్ క్యాంప్ ను జిల్లా కేంద్రంలోని అంజయ్య డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సౌమ్య, వారి బృందం ఐశ్వర్య రుషిత నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని డెంటల్ బాధితులందరినీ చూసి ఉచిత మందులను అందించారు. ఈ కార్యక్ర మంలో జాన్కంపేట్ సర్పంచ్ అనురాధ రాధా కిషన్ గౌడ్, ఉపస ర్పంచ్ నీలం కృష్ణ, మాజీ ఎంపీపీ ఆర్ భాస్కర్ రాజ్,, వార్డ్ మెంబర్ మురళి, అరుణ్, పిట్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉప సర్పంచ్‌ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాన్కంపేట్ ఉప సర్పంచ్ నీలం కృష్ణ

ఎడపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి) : ఎడప ల్లి మండలం జానకం పేట గ్రామ ఉపసర్పం చ్ నీలం కృష్ణను జిల్లా ఉప సర్పంచ్ ల సంఘ ం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బొట్లు కార్తీక్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నీలం కృష్ణ మా ట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపసర్పంచ్ ల సంఘం వర్కిం గ్ ప్రెసిడెంట్ గా పదవి బాధ్యతలపై ఇచ్చిన రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వికార్ పాషా, జిల్లా అధ్యక్షులు మహేష్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

గతంలో అసంపూర్తిగా వదిలేసిన ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేక ప్రాజెక్టుగా తీసుకోవాలి

సిపిఐ జిల్లా ప్రతినిధి గుంటి వేణు



తంగళ్ళపల్లి, నవంబర్ 22, జనం సాక్షి.:తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనప ల్లి,సారంపల్లి, ఇందిరమ్మ కాలని గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను సిపిఐ జిల్లా ప్రతినిధుల బృందం సోమ నాగరాజు, గుంటి వేణు, మండల కార్యదర్శి హరికృష్ణ, సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2012 సంవత్సరంలో ఈ గ్రామాలలో 2వేల పైచీలుకు ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల పట్టణంలోని పవర్ లూమ్ కార్మికులకు, బీడీ కార్మికులకు ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి సబ్సిడీగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 73వేల రూపాయలు ప్రభుత్వ అందిం చింది. లబ్ధిదారులు అదనంగా అప్పులు చేసి కొన్ని ప్రాంతాలలో బేస్మెంట్ లెవెల్, లెంటల్ వరకు నిర్మించి అప్పుల భారం భరించలేక మధ్యలోనే వదిలేసారని పేర్కొన్నారు. వీరందరూ సిరిసిల్ల పట్టణంలో కిరాయికి ఉంటూ జీవనం కొనసా గిస్తున్నారు. జీవనోపాధి లేఖ ఇంటికి కిరాయి చెల్లించలేక, కుటుంబాలను పోషించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని గు ర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలో నిలిపివేసిన ఇందిరమ్మ ఇండ్లను ప్రత్యేక ప్రాజెక్టుగా భావించి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో సిపిఐ జాతీయ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించి ఒక్కో ఇంటి నిర్మాణానికి10 లక్షలు నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతి పత్రం అందించడం జరిగిందని వెల్లడించారు.ప్రభుత్వం స్పం దించి వెంటనే నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కరీంనగర్ ఎమ్మెల్యే

:గంగుల కమలాకర్



కరీంనగర్, క్రైమ్ నవంబర్ 22 (జనంసాక్షి) : కరీంనగర్ పట్టణంలోని కోర్టు వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నవంబర్ 4వ ఆదివారం రోజున కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయ డం, ప్రతి ఆదివారం అంబేద్కర్ ను తలుచుకోవడం చాలా స్ఫూర్తిదాయకం అన్నా రు. ఈ కార్యక్రమాన్ని నవంబర్ మొదటి ఆదివారం నుండి ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి నాలుగవ ఆదివారం రోజున ఎమ్మెల్యే గంగుల హాజరై పూలమాలవేశారని ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984లో అప్పటి కేంద్రమంత్రి శివశంకర్ ఈ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రజలు అంబేద్కర్ స్ఫూర్తితో ఎన్నో ఉద్యమాలు నడిపిన చరిత్ర ఉందన్నారు. అటువంటి ప్రాధాన్యత గల విగ్రహం చుట్టూ ఫ్లెక్సీలు కట్టడం మానుకోవాలన్నా రు. ప్రధాన మంత్రి పార్టీ వాళ్లను, ముఖ్యమంత్రి పార్టీ వా ళ్ళను, మాజీ ముఖ్యమం త్రి పార్టీ వాళ్ళ నాయ కులకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకో వాలన్నారు. రాజ్యాంగ నిర్మాత యొక్క విగ్రహ ప్రతిష్టను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్, నాయకులు గజ్జల ఆనంద రావు, సిగిరి శ్రీధర్, కొంపల్లి రవీందర్, శ్రీరా ముల కిషన్, ఎడ్ల రాంకుమార్, గాదం రవీం దర్, పాటాకుల భూమయ్య, మాడెపు నరసయ్య, దశనం శ్యామ్, చిలువేరి రవీం దర్, మండిగ మాణిక్యరావు పాల్గొన్నారు

బండి సంజయ్ ఇది ప్రజా స్వామ్యం కాపాడే యాత్రనా? మంత్రి పదవిని కాపాడుకునే యాత్ర నా?

కేంద్ర మంత్రి సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ సూటి ప్రశ్న?

కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ డీసీసీ అధికార ప్రతినిధి ఆకుల ఉదయ్



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 22 (జనంసాక్షి) : ప్రజాస్వామ్యాన్ని కాపాడతామం టూ బీజేపీ నాయకులు ర్యాలీలు నిర్వహించడం రాజకీయాల్లో ఒక విచిత్రమైన పరిణామమని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ప్రశ్నిస్తున్నానని కరీంనగర్ అర్బన్ డీసీసీ అధికార ప్రతినిధి ఆకుల ఉదయ్ తెలిపారు. కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపడుతున్న యాత్ర ఒక నాటకం అని, ఎంపీ గా గెలిచి కరీంనగర్ కు ఏమీ చేయలేక విఫలం అయ్యాడని, తన అసమర్థతను కప్పి పుచ్చుకొడానికి ప్రజల దృష్టిని మలిచెందుకు చేస్తున్న రాజకీయ డ్రామన్నా రు.“ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నవారే ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ర్యాలీలు నిర్వహించడం విడ్డూరం” అన్న ఆయన వ్యాఖ్యలో లేవనెత్తిన ప్రశ్నలను బీజేపీ నాయకత్వం ఆత్మపరిశీలనతో పరిశీలిం చాలి. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు నిర్వహించడం, అధికారంలో కొనసాగడం మాత్రమే కాదు. ప్రతిపక్షాల గొంతును గౌరవించడం, పార్లమెంటు లో చర్చలకు అవకాశం కల్పించడం, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను కాపాడట ం, పౌరుల హక్కులను గౌరవించడం ప్రజాస్వామ్యంలో అంతర్భాగాలు అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కోరుతూ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పాలని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని, ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోకూడదని తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కరీంనగర్ వచ్చి యాత్ర చేస్తున్నారు. అయితే ప్రజాస్వామ్య పరిరక్షణ అనేది ప్రసంగాలకు, ర్యాలీలకు మాత్రమే పరిమితం కాకూడ దు. అధికారంలో ఉన్నవారి పాలనలోనూ, రాజకీయ వ్య వహారశైలిలోనూ అది ప్రతిబింబించాలి. ప్రతిపక్షం అనేది ప్రజాస్వామ్యానికి శత్రువు కాదు. ప్రభుత్వాన్ని ప్రశ్నించ డం ప్రతిపక్షాల బాధ్యత. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడం అధికార పక్షం బా ధ్యత. ప్రశ్నించే గొంతులను గౌరవించలేని రాజకీయ సంస్కృతి ప్రజాస్వామ్య స్ఫూ ర్తికి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి రాజ్యాంగ నిర్మా ణం వరకు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో కీలక పాత్ర పోషించింది. రాజ్యా ంగం, లౌకికవాదం, సమానత్వం, పౌర హక్కులు, ప్రజాస్వా మ్య సంస్థల స్వతం త్రత కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగి స్తుంది.బీజేపీ నాయకులకు మేము స్పష్టంగా చెప్పదలుచుకున్నది ఒక్కటే .. ప్రజాస్వామ్యం బీజేపీ సొంత ఆస్తి కాదని, అది 140 కోట్ల భారతీయుల హక్కు , రాజ్యాంగం రాజకీయ ప్రచారానికి ఉపయోగించే పుస్తకం కాదని, అది భారతదే శానికి పునాదని, ర్యాలీలు నిర్వహి ంచడం ఎవరి హక్కునూ మేము ప్రశ్నించడం లేదని, కానీ ప్రజాస్వా మ్యాన్ని కాపాడతామని చెప్పే ప్రతి పార్టీ తన ఆచరణలోనూ ఆ విలువలను గౌరవిం చాలన్నారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని నినాదాలు చేయడం సులభం ప్రజ ల గొంతును వినడం, వారి హక్కులను గౌరవించడం, రాజ్యాంగాన్ని కాపాడటం అసలైన ప్రజాస్వామ్యం అని ఇదే విషయాన్ని బీజేపీ నాయకత్వం గుర్తుం చుకోవాలని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ డిసిసి అధికార ప్రతినిధి ఆకులు ఉదయ్ తెలిపారు.

పలు వివాహ వేడుకలలో పాల్గొన్న రత్నాపూర్ సర్పంచ్



రామగిరి జనం సాక్షి:రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆదివారం పలు వివాహ వేడుకలలో పాల్గొన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఫారెస్ట్ అసిస్టెంట్ రాపోలు నాగేశ్వరరావు(నగేష్) సోదరి కీర్తిక-ఐదే హరీష్ రావు వివాహం గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో జరగగా వారిని ఆశీర్వదించారు. రత్నాపూర్ రాంనగర్ కు చెందిన నూనె మంగా- రాజేశం కుమారుడు శ్రీకాంత్-హరిప్రియ వివాహం పెద్దపల్లి హనుమంతునిపేటలోని బృందావన్ గార్డెన్ లో జరగగా ఆశీర్వదించారు. రత్నాపూర్ రాంనగర్ కు చెందిన బాలసాని వసంత-లక్ష్మణ్ గౌడ్ కుమారుడు దేవరాజ్ గౌడ్-ప్రియాంకల కుమారుడు శ్రియాన్స్ గౌడ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ మద్దెల ఓదెలు-సునీత కూతురు స్పందన నిశ్చితార్థం పన్నూరు సత్య గార్డెన్ లో జరగగా వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు భోగే సతీష్, తుల సం పత్, పల్లెతిరుమలరావు, ముడుసు నరసయ్య,మద్దెల మల్లయ్య పాల్గొన్నారు.